# మిషన్ భగీరథ నీటి సరఫరాలో ఇబ్బందులు తాగునీటి కోసం అల్లాడుతున్న మండల ప్రజలు







**రాయికోడ్ జూలై 7 (ప్రజా జ్యోతి):** మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో గత వారం రోజులుగా మిషన్ భగీరథ తాగునీటి సరఫరా పూర్తిగా నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. తాగునీటితో పాటు నిత్యావసర అవసరాలకు కూడా నీరు అందక మహిళలు, వృద్ధులు, చిన్నారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. మండలంలోని అనేక గ్రామాల్లో కుళాయిలు ఎండిపోవడంతో ప్రజలు తాగునీటి కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది.స్థానికుల సమాచారం ప్రకారం మంజీరా నదిలో నీటి లభ్యత తగ్గిపోవడంతో మిషన్ భగీరథ ద్వారా సరఫరా అయ్యే నీటికి అంతరాయం ఏర్పడింది. దీంతో రాయికోడ్ మండలంలోని గ్రామాల్లో గత వారం రోజులుగా కుళాయిల ద్వారా నీరు రావడం లేదు. ప్రజలు ప్రైవేట్ బోర్లు, వ్యవసాయ బోర్లు, ఇతర నీటి వనరులపై ఆధారపడుతూ తమ అవసరాలు తీర్చుకుంటున్నారు. అయితే అన్ని ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ నీటి వనరులు కూడా అందుబాటులో లేకపోవడంతో సమస్య మరింత తీవ్రంగా మారింది.తాగునీరు లేక గృహిణులు తెల్లవారుజామునే బిందెలు, డబ్బాలతో నీటి కోసం తిరుగుతున్నారు. వృద్ధులు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, పశువులకు కూడా తాగునీరు అందించడంలో రైతులు ఇబ్బందులు పడుతున్నారు.నీటి కొరత కారణంగా ప్రజల దైనందిన జీవనం అస్తవ్యస్తంగా మారిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వారం రోజులుగా తాగునీటి సరఫరా నిలిచిపోయినా సంబంధిత అధికారులు సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. సమస్యపై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పష్టమైన సమాధానం ఇవ్వడం లేదని వారు చెబుతున్నారు. మంజీరా నుంచి నీటి సరఫరా సాధ్యం కాకపోతే వెంటనే ప్రత్యామ్నాయ వనరుల ద్వారా నీటిని సరఫరా చేయాలని, అవసరమైన గ్రామాలకు ట్యాంకర్ల ద్వారా తాగునీటిని అందించాలని గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. వర్షాకాలంలోనే ఈ పరిస్థితి నెలకొంటే రానున్న రోజుల్లో సమస్య మరింత తీవ్రమయ్యే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి రాయికోడ్ మండలంలో తాగునీటి సమస్యపై ప్రత్యేక దృష్టి సారించాలని, మిషన్ భగీరథ నీటి సరఫరాను వెంటనే పునరుద్ధరించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని మండల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వనపర్తికి రాక

**వనపర్తి** బుధవారం రోజున రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వనపర్తికి రానున్నట్లు శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి తెలిపారు.ఉదయం 9:15 నిమిషాలకు వనపర్తి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో రెండు కోట్ల రూపాయలతో చేపట్టిన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారు 2.ఉదయం 9:30 గంటలకు 10 కోట్లతో చేపట్టనున్న పాలిటెక్నిక్ రాజ గారి బంగ్లా పునరుద్ధరణ పనులకు శంకుస్థాపన.అనంతరం రేవల్లి మండల కాంప్లెక్స్ సముదాయ నిర్మాణాలకు శంకుస్థాపన చేస్తారు3. ఉదయం 10 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పూరిగుడిసెలు ఉన్న నిరుపేదలకు 2 వ విడత ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన ప్రొసిడింగ్ కాపీలను అందజేస్తారు.అనంతరం డబల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసిడెంట్ కాపీలను అందజేస్తారు.అనంతరం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతారు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివసేన రెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పాల్గొంటారు. మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీపీలు, జిల్లా మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉపాధ్యక్షులు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ అనుబంధ సంఘాల నాయకులు అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా సమైక్య సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దలు హాజరవ్వాలని విజ్ఞప్తి.

## రెండు కీలక శాసనసభ కమిటీల్లో సభ్యుడిగా వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి.

**వనపర్తి :** తెలంగాణ శాసనసభ 2026?27 సంవత్సరానికి ప్రకటించిన కమిటీల్లో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఒకేసారి రెండు కీలక శాసనసభ కమిటీలకు సభ్యులుగా నియమితులవడం గర్వకారణం.తెలంగాణ శాసనసభ విడుదల చేసిన అధికారిక బులెటిన్ ప్రకారం, తూడి మేఘారెడ్డి మైనారిటీల సంక్షేమ కమిటీ (అనీఎతిబిబివవ నీని చివశ్రీటజీతీవ నీట ఓతినినీతీతిబితివఐ) సభ్యునిగా, అలాగే రూల్స్ కమిటీ (ఖీబీశ్రీవఐ అనీఎతిబిబివవ) సభ్యునిగా నియమితులయ్యారు.మైనారిటీల సంక్షేమ కమిటీ అధ్యక్షుడిగా లక్ష్మీ కాంతారావు, సభ్యులు గా మేఘారెడ్డి రాష్ట్రంలోని మైనారిటీల సంక్షేమం, విద్య, ఉపాధి, అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలుపై సమీక్షించి ప్రభుత్వానికి సూచనలు చేసే బాధ్యతలను నిర్వర్తించనున్నారు.అదేవిధంగా, రూల్స్ కమిటీ అధ్యక్షులుగా అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సభ్యుడిగా శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి నిర్వహణ నియమాలు, విధివిధానాల రూపకల్పన, సవరణలు, సభ నిర్వహణను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దే అంశాలపై తన సూచనలు అందించనున్నారు.ఒకేసారి రెండు కీలక కమిటీల్లో సభ్యత్వం లభించడం ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పై రాష్ట్ర నాయకత్వం ఉంచిన విశ్వాసానికి నిదర్శనంగా చెప్పవచ్చు.

## ఐ న్యూస్ రమేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహింపు



**రాయికోడ్ జూలై 7 (ప్రజా జ్యోతి):** రాయికోడ్ మండల కేంద్రంలో ఐ న్యూస్ ప్రతినిధి రమేష్ జన్మదిన వేడుకలను గ్రామ సర్పంచ్ రాదా తుకారం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి రమేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయురారోగ్యాలతో పాటు వృత్తి జీవితంలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, యువకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని రమేష్‌ను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాలు అందజేస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. జర్నలిజం రంగంలో రమేష్ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ సమాజానికి సేవలందిస్తున్నారని కొనియాడారు. ప్రజలకు మరింత చేరువై నిష్పక్షపాత వార్తలను అందిస్తూ మంచి గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. ఈ వేడుక ఆత్మీయ వాతావరణంలో నిర్వహించబడగా హాజరైన వారందరూ రమేష్‌కు శుభాకాంక్షలు తెలియజేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కల్హేర్: ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**కల్హేర్, జూలై 7:** ప్రజా జ్యోతి సంగారెడ్డి జిల్లా లోని మండలం లోని ఊరువాడ తేడా లేకుండా ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బీబీపేట్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు సభ్యుడు బండారి అశోక్ ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ దళితులు, మాదిగల హక్కుల సాధన కోసం ఎమ్మార్పీఎస్ నిరంతరం చేస్తున్న ఉద్యమాలు ఆదర్శప్రాయమని కొనియాడారు. ఎస్సీ వర్గీకరణ సాధనలో ఎమ్మార్పీఎస్ పోరాటం కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. సమాజంలోని అణగారిన వర్గాల హక్కుల కోసం సంస్థ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో , చంద్రశేఖర్, సుధాకర్, అబ్రహం, కార్తీక్, ఇమ్మయ్య, సాయిలు తదితరులు పాల్గొన్నారు.